కాలభైరవ స్వామి దేవస్థానాన్ని సందర్శించిన జగిత్యాల జడ్జి కుటుంబం



నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇస్సన్నపల్లి (రామారెడ్డి)లో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానాన్ని జగిత్యాల జిల్లా జడ్జి నీలిమ కుటుంబం బుధవారం దర్శించుకున్నారు. వారిని ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ సిబ్బంది, పూజారులు వారికి శాలువాతో సన్మానించి, తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మణ్, పూజారి మణిశర్మ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నిజామాబాద్-కామారెడ్డి

గురువారం | డిసెంబర్ 26, 2024 | www.navatelangana.com

మైనర్‌లకు బైక్, కార్ నడపనివ్వొద్దు

- పలువురి కుటుంబీకులకు కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు

నవతెలంగాణ-కామారెడ్డి

మైనర్‌లను బైక్, కార్‌లు నడపనివ్వొద్దని పోలీసులు సూచించారు. కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించరు. ఇందులో భాగంగా మోటార్ సైకిళు నడిపిస్తూ దొరికిన మైనర్లకు, వారి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి, మరల తిరిగి వాహనాలను నడపకుండా ఉండే విధంగా వారికి సూచనలు ఇచ్చారు. అంతేగాక మైనర్ డ్రైవింగ్ పై కుటుంబ సభ్యులకు, పిల్లలకు చట్టప్రకారంగా పడే శిక్షలపై అవగాహన కల్పించినట్లు పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.



అవగాహన కల్పిస్తున్న సీఐ చంద్రశేఖర్‌రెడ్డి

సమ్మెలో ఉపాధ్యాయులు ఇంటికెళ్తున్న విద్యార్థులు

- జీవన్మరణ పోరాటం దిశగా ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె
- చదువులు సాగక సతమతమవుతున్న విద్యార్థులు
- ప్రభుత్వం స్పందించాలని తల్లిదండ్రుల డిమాండ్

నవతెలంగాణ-ఏర్గట్ల

తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా గత 18 రోజులుగా సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులు సమ్మెబాట పట్టారు. మండలాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చి తమ జీవన్మరణ పోరాటం దిశగా సమ్మెను ఉధృతంగా కొనసాగిస్తున్నారు. కాగా వీరి సమ్మెతో కేజీబీవీలు మూగబోయాయి. చదువులు ముందుకు సాగక విద్యార్థినులు ఇంటి బాట పడుతున్నారు. ఎంఈవో కార్యాలయాలు తాళం వేసి కనిపిస్తున్నాయి. ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకుంటే విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి ఎస్ఎస్ఏ ఉద్యోగులతో చర్చలు జరిపించి వారి న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని కోరుతున్నారు.

సర్వ శిక్ష అభియాన్‌లో 18 ఏండ్ల నుంచి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 896 మంది ఉద్యోగులు పలు విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. కేజీబీవీల్లో, డీఈఓ, ఎంఈఓ ఆఫీసుల్లో, భవిత సెంటర్లలో పనిచేస్తున్నారు. కేజీబీవీ ఉద్యోగులు 571 మంది, యూఆర్ఎస్ సిబ్బంది 10 మంది, డీపీఓ 9 మంది, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు 22 మంది, సీసీఓలు 29 మంది, సీఆర్పీలు 94 మంది, ఐఈఆర్పీలు, 35 మంది, మెసెంజర్లు 19 మంది, పిటిఐలు 88 మంది, సీజీవీలు 19 మంది.. ఇలా మొత్తంగా 896 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

ఏండ్లుగా పనిచేస్తున్నా.. ఉద్యోగ భద్రత కరువు

గత 18 సంవత్సరాలుగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు చాలీచాలని జీతంతో బండెడు చాకిరి చేస్తున్నామని, ఏ ప్రభుత్వం వచ్చినా తమను పట్టించుకునే వారే





లేకుండా పోయారని వాపోతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో వారి న్యాయపరమైన డిమాండ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా ధర్నా చేస్తున్న సమయంలో ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హన్మకొండ లోని ఏకశిలా పార్క్ వద్ద జరుగుతున్న ధర్నాచౌక్ కు వెళ్లి రాజీవ్ విద్యా మిషన్‌లో భాగంగా మొదటగా మీకు ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని , చాయ్ తాగే లోగా మీకు జీఓ ఇచ్చి మీ సమస్య తీర్చవచ్చని, ఇది పరిష్కరించ లేనంత జఠిల సమస్య కాదని, తమ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో మీ నాయకులను సచివాలయానికి పిలిపించుకొని, మీ సమస్యలను పరిష్కరించి, మిమ్ములను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలుపుతున్నారు.

నాలుగుసార్లు సీఎంను కలిసినా..

ఇచ్చిన మాట నెరవేర్చాలని ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ఎస్ఎస్ఏ ఉద్యోగుల తరపున వారి నాయకులు 4 సార్లు ముఖ్యమంత్రిని, అనేక సార్లు మంత్రులను కలిశారు. ప్రభుత్వం స్పందించడం లేదని గతకొన్ని నెలల కింద హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద ధర్నా ఆ తర్వాత చలో అసెంబ్లీ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అయినా ప్రభుత్వం స్పందించకపో వడంతో విధి లేక ఈ నెల 10వ తేదీ నుంచి సమ్మె చేపట్టినట్లు ఎస్ఎస్ఏలు తెలుపుతున్నారు.

సాగని చదువులు

సమ్మె తీవ్రరూపం దాల్చడంతో కేజీబీవీలు ఉపాధ్యాయులు లేక వెలవెలబోతున్నాయి. చదువులు సాగడం లేదని విద్యార్థినుల తల్లిదండ్రులు వచ్చి వారిని ఇంటికి తీసుకువెళ్తున్నారు.

సమ్మె జరుగుతున్నన్ని రోజులు, విద్యార్థినులకు పాఠాలు జరగక ఆటపాటలతో గడిపారు. విద్యార్థినుల భవిష్యత్ ఏమవుతుందో ఏమో అని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు సమ్మె కాలంలో నష్ట జరగవద్దని ఉపాధ్యాయినులు సమ్మెకు వెళ్ళినా, నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులను పర్యవేక్షించారు. సమస్య పరిష్కారం కాకుంటే నాన్ టీచింగ్ సిబ్బంది కూడా ఈ నెల 27 న సమ్మెకు వెళు న్నట్లు మంగళవారం రోజున డీఈఓ ఆఫీస్ లో సమ్మె నోటీసు ఇచ్చారు. 27 నుండి పాఠశాలలో టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది ఎవరు ఉండక పోవడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారే పరిస్థితి నెలకొంది.

నిలిచిన బిల్లులు

గత 18 రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో ఎంఈఓ ఆఫీస్‌లో సిబ్బంది లేక మధ్యాహ్న భోజన బిల్లులు ఆగిపోయాయి. రాష్ట్ర విద్యాశాఖకు చేరే కీలక సమాచారం ఆన్‌లైన్ పని వల్ల నిలిచింది. సీఆర్పీలు లేక చిల్డ్రన్స్ సర్వే ఆగింది. భవిత సెంటర్లలో అంగవైకల్యం గల విద్యార్థుల చదవు కుంటుపడింది.

ప్రభుత్వ ఉపాధ్యాయులను పంపాలనే ఆలోచన తగదు

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెను నీరుగార్చే విధంగా అధికారులు అత్యుత్సాహం చూపుతున్నారని కేజీబీవీలకు తాత్కాలికంగా ప్రభుత్వ ఉపాధ్యాయులను పంపాలని చూస్తున్నారని ఇలా చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎస్ఎస్ఏ ఉద్యోగులు స్పష్టం చేస్తున్నారు. జిల్లా, మండల ఆఫీసుల్లో విద్యాశాఖకు చెందిన వ్యక్తులను పెట్టి పనిని నిర్వహించాలని చూస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదని తమ శ్రమను వృథా చేయవద్దని, తమ బతుకులకు తోడ్పాటు అందించి, తమకు సహకరించాలని ఎస్ఎస్ఏ ఉద్యోగులు కోరుతున్నారు.

సీఎం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి

రాజు. ఎస్ఎస్ఏ జేఏసీ జిల్లా అధ్యక్షులు



చాలా సంవత్సరాల నుంచి ఎస్ఎస్ఏ ఉద్యోగులు వెట్టిచాకిరి చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తమ ప్రభుత్వం రాకముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని, తమను పర్మినెంట్ చేస్తూ..ఉత్తర్వులు జారీ చేయాలి. విద్యాశాఖలో విలీనం చేసి క్రమబద్దీ కరించాలి. లేని పక్షంలో సమ్మె విరమించబోము. తమ స్థానంలో వేరే ఉద్యోగులను పెట్టి పని చేయిస్తే చూస్తూ.. ఊరుకోబోమని అన్నారు.

కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కామారెడ్డి

నిజామాబాద్ జిల్లాలో ఆయుష్ విభాగం లో ఆర్మూర్ నివాసి గడ్డమీది గిరిరాజ్ పిహెచ్సి నందిపేట్, నిజామాబాద్ లో ఎస్ ఎన్ ఓ గా విధులు నిర్వహిస్తున్న అతను కొద్దీ రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి కామారెడ్డి ఉద్యోగులు 22 వేల రూపాయల ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ పది రోజుల క్రితం అతను గుండె పోటుతో అకాల మరణం చెందడంతో వారి కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయారని తెలిపారు. దోమల శ్రీధర్,ప్రసాద్ లు కామారెడ్డి జిల్లా నుండి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందించారు.



నేటి నుండి 30 వరకు నవీపేట్ ప్రధాన రైల్వేగేట్ మూసివేత

నవతెలంగాణ-నవీపేట్

అత్యవసర మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నందున నవీపేట వద్ద గల 188 నెంబర్ లెవెల్ క్రాసింగ్ రైల్వే గేటును ఐదు రోజుల పాటు మూసి ఉంచనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్ బీ.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26వ తేదీ ఉదయం 7.00 గంటల నుండి 30వ తేదీ సాయంత్రం 6.00 గంటల వరకు రైల్వే గేటు మూసివేయనున్నట్లు తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులు, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు జరపాలని సూచించారు. నిజామాబాద్-బాసర మార్గంలో ప్రయాణించాల్సిన ద్విచక్ర వాహనదారులు కమలాపూర్, మహంతం, మొకనపల్లి, గుండారం మీదుగా, ఇతర వాహనదారులు కల్యాపూర్, సాటాపూర్, తడ్పిలోలి, ఫకీరాబాద్ మీదుగా రాకపోకలు సాగించాలని సూచించారు. ప్రయాణికులు ట్రాఫిక్ దారి మళ్లింపును పాటిస్తూ, తమ వంతు సహకారం అందించాలని సీనియర్ సెక్షన్ ఇంజినీర్ బీ.శ్రీనివాస్ కోరారు.

అంతర్ భూభాగంలో ఐదంతస్తులు.. అద్భుతం

- నాగన్నగారి మెట్ల బావిని సందర్శించిన కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ

నవతెలంగాణ-లింగంపేట్

అంతర్ భూభాగంలో ఐదు అంతస్తులు అద్భుతంగా ఉందని కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ అన్నారు. బుధవారం సాయంత్రం లింగంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గల నాగన్న గారి మెట్ల బావిని కుటుంబ సభ్యులతో సందర్శించారు. చారిత్రక కట్టడాలు లింగంపేటలో ఉండడం అదృష్టం అన్నారు. భావితరాలకు చారిత్రక కట్టడాలు ఎంతో అవసరమన్నారు. మొదటిసారిగా మెట్ల బావిని సందర్శించడానికి వచ్చిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఎందుకు ప్రియకు శాలువ కప్పి కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బుర్ర నారా గౌడ్, టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్, నగేష్, మండల యూత్ అధ్యక్షులు రాజు, సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య ఎదుల్, అశోక్, అట్టెం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, మండల నాయకులు కౌడ రవి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



నాగన్నగారి మెట్ల బావిని సందర్శించిన ఇందుప్రియ

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- చర్చిలల్లో కేక్ కట్ చేసి
- సంబురాలు క్రీస్తు బోధనలు వినిపించిన పాస్టర్‌లు





సీఎస్ఐ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో మాట్లాడుతున్న కేశవేణు.. వేడుకలకు హాజరవుతున్న పలువురు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇది వరకే ముస్తాబు అయిన చర్చిలల్లో బుధవారం కేక్ కట్ చేసి సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఫాస్టర్‌లు ఏసుక్రీస్తు బోధనలు వినిపించారు. కాగా పలు చర్చిలల్లో వేడుకలకు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరైయ్యారు.

నిజామాబాద్ నగరంలోని సీఎస్ఐ చర్చి ఆవరణలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. సిఎస్ఐ చర్చ్ రెవరెండ్ సిహెచ్ జార్జ్ మాట్లాడు తూ.. యేసు క్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయ మని తెలిపారు. మానవ విలువలు నేర్పిన ఆయన బోధనలు అనుసరిస్తే మనిషిని మనిషిగా ప్రేమించే గుణం అలవాటు పడుతుందన్నారు. మానవతా విలువలు నేర్పిన మహనీయుడని ఆయనను కీర్తనలు పాడి కొనియాడారు.

నుడా చైర్మన్ కేశవేణు క్రిస్మస్ వేడుకల సందర్భంగా మొదటి సర్వీస్కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రేమ భావాన్ని, సేవా, క్షమా గుణాన్ని బోధించిన ఏసుక్రీస్తు జన్మదినం క్రైస్తవులకు పవిత్ర దినంతో పాటు ప్రపంచవ్యాప్తంగా సంతోషకరంగా నిర్వహించుకునే పండుగ క్రిస్మస్ అని తెలియజేశారు. ఎలాంటి సమస్యలు వచ్చినా అండగా ఉంటానని అన్నారు.

అనంతరం సిఎస్ఐ చర్చిపాస్టర్లు, చర్చికమిటీ సభ్యులు, నుడా చైర్మన్ కేశవేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నాకర్ కలిసి చర్చ్ ఆవరణంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ పాస్టర్లు రెవరెండ్ ప్రకాష్, రెవరెండ్ కృపాకర్, పాస్టరేట్ సెక్రటరీ సుధీర్ ప్రకాష రావు, పాస్టరేట్ స్టీవార్డ్ జయప్రసాద్, పాస్టర్ ఎయిట్ ట్రెజరర్ పవన్ కుమార్, పాస్టరేట్ ప్రాపర్టీ సెక్రటరీ సంజు జార్జ్, పాస్టర్ రేట్ ఉమెన్ సెక్రటరీ మేరీ జార్జ్, పాస్టర్ ఎయిట్ యూత్ సెక్రటరీ ప్రసన్న కుమార్, చర్చ్ స్టీవార్డ్ ప్రశాంత్ వినోద్ కుమార్, పాస్టరేట్ సండే స్కూల్ సెక్రటరీ రవి జవన్, చర్చి కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల డిమాండ్లపై సీఎంతో మాట్లాడుతా..



నవతెలంగాణ-కంఠేశ్వర్

సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి బుధవారం సందర్శించి వారి న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారంకోసం ముఖ్యమంత్రితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపడుతున్న ఈ సమ్మె శాంతియుత మార్గంలో చేసుకోవాలని, ప్రభుత్వం ఎప్పుడూ కూడా ఉద్యోగుల పక్షాన నిలుస్తుందని కచ్చితంగా హామీని తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు ఎమ్మెల్యేతో సమస్యలు చెబుతూ కంటతడి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఓదారుస్తూ ఎవరు అధైర్యపడవద్దని మీ వెనక నేనున్నానని తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి అందించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి భూపేందర్, కోశాధికారి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, మహిళా అధ్యక్షురాలు గంగామణి, నాయకులు పాల్గొన్నారు.

'పూడికతీతకు' మంగళం

- ఉపాధి హామీ పనుల్లో కొర్రీలు
- పరిమితంగా కొత్త పనులు
- కూలీలకు పనులు దూరం చేసే కుట్ర





ఫైల్ ఫొటోలు

నవతెలంగాణ-నిజాంసాగర్

ఉపాధి హామీ చట్టం అమలుకు నిధుల్లో కోత విధిస్తు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. చేపట్టే పనులకు సైతం అనేక కొర్రీలు విధిస్తూ నిరుగారుస్తోంది. తాజాగా చెరువు పూడిక తీత పనులకు మంగళం పాడింది. దీంతో పెద్దఎత్తున కూలీలు ఉపాధి పనులకు దూరమయ్యే అవకాశం ఉంది. ఉపాధి పనుల్లో భాగంగా చెరువుల పూడిక తీత పనులకు ఎక్కువ మంది కూలీలు పనులు చేపట్టనుండగా.. చెరువుల్లో నీరు వచ్చిన తర్వాత ఆ పనులకు సంబంధించిన కొలతలు తీసుకునే వీలు లేకుండా ఉంటుందని, ఈ కారణంతో అక్రమాలు చోటుచేసుకుంటున్నట్లు ఈసారి నుంచి పూడిక తీత పనులను రద్దు చేసింది. దాని స్థానంలో ఇతర పనులు గుర్తించి చెప్పినా.. వాటికి అనేక పరిమితులు విధించడంతో గ్రామాల్లో కూలీలకు ఉపాధి దూరమయ్యే అవకాశం ఉంది.

ఉమ్మడి నిజాంసాగర్ మండల వ్యాప్తంగా 27 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో 12,248 జాబ్ కార్డులు ఉండగా రోజువారిగా పని చేసే కూలీలు 48 మంది ఉన్నారు. మొత్తంగా 10741 కూలీలు ఉన్నారు. ఇప్పటివరకు వంద రోజులు పూర్తి చేసిన కూలీలు కొంతమంది మాత్రమే ఉన్నారు.

ఉపాధి పని అంటేనే మొదట గుర్తుకొచ్చేది చెరువుల్లో పూడిక తీత పనులు. ప్రతేడాది పూడిక తీత పనులు చేపట్టడంతో చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుండేది. అయితే పనులు పూర్తయిన తర్వాత వర్షాకాలంలో తనిఖీలకు కేంద్ర అధికారులు వస్తుండటంతో పనులకు సంబంధించిన కొలతలు తీసుకునే వీలు లేకుండా మారుతోంది. పనులు చేపట్టిన సమయంలో వస్తే గుర్తించేందుకు వీలుండేది. కానీ ఆలస్యంగా వస్తుండటంతో గుర్తించేందుకు రాక.. అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఏకంగా ఆ పనులనే దూరం పెట్టడం గమనార్హం.

ఇతరాత్ర పనులు గుర్తించినా.. పనులు అంతంతే

ఉపాధి కింద కేటాయించే నిధుల్లో గతంలో 90 శాతం నేరుగా కూలీలకు చెల్లింపులు చేయగా.. 10 శాతం మెటీరియల్‌కు కేటాయించేవారు. దీని వల్ల ఎక్కువ మంది కూలీలకు పనులు లభించే అవకాశం దొరికేది. అయితే ప్రస్తుతం దాన్ని 60:40 శాతానికి పెంచడంతో 40 శాతం నిధులు మెటీరియల్‌కు కేటాయిస్తుండటంతో కూలీలకు తగ్గింపులు తగ్గుతున్నాయి. ప్రస్తుతం పూడిక తీత పనులు తొలగించగా.. మొత్తం 21 రకాల పనులు చేపట్టొచ్చని కేంద్రం చెబుతుంది. కానీ వీటిల్లో సైతం అనేక పరిమితులు ఉన్నాయి. ఉదాహరణకు ఇంకుడు గుంతల మండలానికి కేవలం 10 మాత్రమే కేటాయించారు. అదే విధంగా పశువుల పాకను పది, మట్టి రోడ్డు సైతం మండలానికి కిలోమీటర్ మాత్రమే వేయాల్సి ఉంటుంది. పనులు తక్కువగా ఉండటంతో కూలీలను పనులను దూరం చేసే అవకాశం ఉంది. కాగా 21 పనుల్లో పలు సూచనలు ఇచ్చింది. అవి..

మహిళా శక్తికి భరోసా..

మహిళా సంఘాల సభ్యులందరికీ ఉపాధి భరోసా కల్పించేలా ఉపాధి హామీలు భాగస్వాములను చేసింది ప్రభుత్వం. వీరిని స్వయం ఉపాధి వైపు మళ్ళించేలా రుణాలు ఇచ్చి ఆవులు, మేకలు, చేపల పెంపకం చేపట్టేలా చేస్తారు. పశువుల షెడ్లు, వర్మి కం పేస్ట్, అజోల మొక్కల పెంపకం, బీడు భూములను అభివృద్ధి చేయనున్నారు. పశువుల షెడ్లు, వర్మి కంపోస్ట్ షెడ్లు మండలానికి పది చొప్పున అలాగే పౌల్ట్రీ షెడ్లు మండలానికి ఒకటి చొప్పున నిర్మించనున్నారు.

పొలం బాటలు..

పల్లెల్లో పంట ఉత్పత్తులు ఇంటికి చేర్చడానికి మట్టి దారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెబుతున్నారు. ప్రతి నియోజకవర్గంలో 20 కిలోమీటర్ల మట్టి రోడ్లు వేసుకోవచ్చు. గతంలో ఎక్కువ సంఖ్యలో ఉండే మట్టి రోడ్ల సంఖ్యను కేంద్రం తగ్గించింది.

మౌలిక సదుపాయాలు.. పారిశుద్ధ్యం

గ్రామాల్లో ఇంటింటి వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టనున్నరు. కానీ మండలానికి పది చొప్పున మాత్రమే కేటాయించడంతో మిగతా కూలీలకు ఎలాంటి పని కల్పిస్తారో అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. అలాగే పాఠశాలలో మండలానికి ఒకచోట టాయిలెట్లు నిర్మాణం, మండలానికి కిలోమీటర్ చొప్పున సీసీ రోడ్డు వెయ్యాలని నిర్ణయించారు. ఏడాది సిసి రోడ్ల నిర్మాణాలను కేంద్రం తగ్గించింది. అలాగే అంగన్వాడి భవనాలు మండలానికి ఒకటి చొప్పున గ్రామపంచాయతీ భవనాలను మండలానికి రెండు చొప్పున నిర్మించనున్నారు.

జల నిధి..

జల సంరక్షణలో ప్రజలను భాగస్వామ్యం చేయడం. ఇంటింటా ఇంకుడు గుంతలు పారం ఇంటిపై కప్పు భాగంలో కురుస్తున్న నీటిని భూగర్భంలోకి ఇంకించేలా (రూఫ్ ట్యాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్) చేతిపంపుల వద్ద ఇంకుడు గుంతలు, కందకాలు తవ్వడం, చెక్ డ్యములు కట్టేలా చర్యలు తీసుకోనున్నారు. చెక్ డ్యాములు మండలానికి ఒకటి, పాఠం పాండ్లు మండలానికి ఐదు కట్టలు ఉన్నారు.

పండ్ల తోటలు

ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పండ్ల తోటల ద్వారా రైతులను ప్రోత్సహించడం, వారికి రాతిప బిందు సేద్యం పరికరాలు ఇచ్చేలా చేస్తారు. మండలంలో 13500 వేల ఈత తాటి చెట్లను నాటేందుకు లక్ష్యం పెట్టుకున్నారు.

గడువులోగా పనులు గుర్తించి పూర్తి చేస్తాం

శివ ఏపీవో నిజాంసాగర్



ఉపాధి హామీలో ఇచ్చిన పనులు ఈ నెలాఖరు నాటికి గుర్తిస్తాం. ప్రభుత్వం విధించిన గడువులోగా పనులను పూర్తి చేయడానికి ప్రణాళిక రూపొంది స్తున్నాం. కూలీలకు ఉపాధి లభించేలా పనులు కల్పిస్తాం.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ

నవతెలంగాణ-భీంగల్ రూరల్

ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో భాగంగా బుధవారం భీంగల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశీలించి పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించి పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో భీమ్గల్ సీఐ. నవీన్, ఎస్ఐ మహేష్ , ఏఎస్ఐ అబ్దుల్ సత్తార్, సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న ఏసీపీ

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నిజామాబాద్
గురువారం | డిసెంబర్ 26, 2024 | www.navatelangana.com

ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయాలి

- వీహెచ్‌పీఎస్ జాతీయ నాయకులు సుజాత సూర్యవంశీ

నవతెలంగాణ-బోధన్

ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కోటా అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకురాలు సుజాత సూర్యవంశీ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వికలాంగులకు చేయూత పెన్షన్లను ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాలని, అలాగే అన్ని రకాల పింఛన్లను పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల శాఖను ఏర్పాటు చేసి బ్యాక్ లాగ్ పోస్టుల్లో వికలాంగులకు అవకాశం కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు ప్రత్యేక కోటా కల్పించి న్యాయం చేయాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న పెన్షన్ దారులకు వెంటనే పింఛన్ మంజూరు చేసి, వారికి అంత్యోదయ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఆదాయపన్ను స్లాబ్ పరిమితి పెంచాలి

- చీమల శ్రీకాంత్



మాట్లాతున్న చీమల శ్రీకాంత్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆయుష్మాన్ స్లాబ్ పరిమితి పెంచాలని చీమల శ్రీకాంత్ అన్నారు. బుధవారం బాసరలో జరిగిన ఏఐఎస్టిఎఫ్ (అల్ ఇండియా సెకండరీ టీచర్స్ ఫెడరేషన్) రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఏఐఎస్టిఎఫ్ భాగస్వామ్య సంఘం అయిన స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత దశాబ్దా కాలంగా ఆదాయ పన్ను పరిమితి పెంచకపోవడం వల్ల ఉద్యోగులు చాలా నష్టపోతున్నారని వచ్చే కేంద్ర బడ్జెట్‌లో స్లాబ్ పరిమితి పెంచాలని కోరారు. అంతే కాకుండా దేశవ్యాప్తంగా సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పున్నారుద్ధరించే విదంగా కేంద్రంపైన ఒత్తిడి తెచ్చేవిధంగా ఏఐఎస్ టీఎఫ్ కషి చేయాలన్నారు. సమావేశంలో ఏఐఎస్టిఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి సదనందంగౌడ్, ఎస్‌టియు రాష్ట్ర అద్యక్షులు పర్వాత రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు పరమేష్, వీరమని, వివిధ జిల్లాల సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ సుపరిపాలన దినోత్సవం



పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

భారత రత్న, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జన్మదినోత్సవ, జాతీయ సుపరిపాలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి నాయకులు కందగట్ల రాంచందర్(అన్నాసేట్) ఆధ్వర్యంలో శ్రీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా బుధవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల భాజపా సీనియర్ నాయకులు కేసరి శంకర్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు వీరేందర్, చింతల వేణు, కట్కామ్ అరుణ్, కట్కామ్ సుధాకర్, కంజరి ప్రదీప్‌కుమార్, గడ్డం అమర్, మోస్రా సాయి, మండల ఉపాధ్యక్షులు నాయిని లక్ష్మణ్‌గౌడ్, బర్దిపూర్ ప్రణయ్, అనిరుద్‌గౌడ్, కమ్మరి వీరేందర్, దేవేందర్ సింగ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

- మాల మహానాడు యువజన నాయకులు
- కేంద్ర హెూం శాఖ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రెంజల్

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మాల మహానాడు యువజన నాయకులు అన్నారు. బుధవారం మండలంలోని దూపల్లి గ్రామంలో అమీషా దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకు వెళ్లి ప్రధాన చౌరస్తాలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కార్యక్రమంలో ముంబై అహ్మదాబాద్ రవి, కుంచ సాయిలు, అరుణ్, పెద్ద సాయిలు, అంజయ్య, శ్రీకాంత్, భూమేశ్, రమేష్, గోపి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ఓ బైక్ షోరూమ్‌ను ప్రారంభించిన చైర్మన్



షోరూంను ప్రారంభిస్తున్న చైర్మన్

నవతెలంగాణ-వర్ని

మండల కేంద్రంలో ఓ బైక్ షో రూమ్‌ను ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా రిబన్ కట్ చేసి బుధవారం పారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. శబ్దం లేకుండా, తక్కువ విద్యుతుతో ఎక్కువ దూరం ప్రయాణం చేసేలా కంపెనీలు కొత్త బైక్‌లను తయారు చేస్తున్నాయని అన్నారు. ప్రజలకు ఇది చాలా మంచిదని సూచించారు. మండలం కొత్త బైక్, కారు షో రూమ్‌లు ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. షో రూమ్ యాజమాన్యం ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎన్ పురం మాజీ సర్పంచ్ నేమాని నాగమణి వీర్రాజు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అబ్దుల్ బారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారుతి సేట్, తదితరులు పాల్గొన్నారు.

చదవాలంటే కిలోమీటర్లు నడవాల్సిందే

- వసతి గృహాల విద్యార్థుల తంటాలు



నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

వసతి గృహాల్లో ఉంటూ కళాశాల, పాఠశాలలో చదువుకోవడానికి ప్రతిరోజు విద్యార్థులు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ల అవస్థలు పడుతున్నారు. మండలంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అవస్థలు ఇంతా అంతా కాదు. హాస్టల్ నుండి స్కూలుకు రావాలన్న 1.5 కిలోమీటర్లు మళ్లీ తిరిగి హాస్టల్ కు చేరుకోవాలన్న అంతేదూరం వెళ్లాలి.

బాల్కొండ మండలంలోని ఉన్నత పాఠశాలలో కొందరు విద్యార్థులు వేరే గ్రామాల నుండి వచ్చి చదువుకుంటున్నారు. వారికి బాల్కొండ శివారులో ఉన్న హాస్టల్లో వసతి కల్పించారు. కానీ విద్యార్థులు అక్కడి నుంచి ఇక్కడికి రావాలంటే కాలినడకన 1.5 కిలోమీటర్లు రావాలి మళ్లీ సాయంత్రం నాలుగున్నరకు హాస్టల్‌కు అంతేదూరం నడుచుకుంటూ వెళ్లాలి. వచ్చే దారిలో ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి ద్విచక్ర వాహనాలు, బస్సులు లారీలు మధ్య నడుచుకుంటూ స్కూల్ కు చేరుకుంటున్నారు.

ప్రభుత్వ కళాశాల బాలికల పరిస్థితి కూడా ఇంతే..

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతూ మండల కేంద్రంలోని హాస్టల్లో ఉంటున్న బాలికల పరిస్థితి కూడా ఇంతే.... విద్యార్థులు హాస్టల్ నుంచి దాదాపు కిలోమీటర్ దూరంలో ఉన్న కళాశాలకు రోజువారీగా కాలినడక నడుస్తున్నారు. వీరు సైతం పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్‌పై ఆశలు

ప్రస్తుతం ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం మరో విడతలో అయినా మండల కేంద్రానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేస్తే పలు పాఠశాలలోని సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తున్నారు.

ఈ సమస్య తీర్చండి..

విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరి బాధ్యత, దీనిపై ఇంతవరకు ఏ నాయకుడు గానీ ఏ అధికారి గాని స్పందించడం లేదు. పెద్ద పెద్ద నాయకులు ఉండే బాల్కొండలో విద్యార్థుల సమస్య చూస్తే గుండె తరుక్కుపోతుందని ప్రజలు అంటున్నారు. ఇకనైనా ఈ విద్యార్థుల కష్టాలు తీరుస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లా

ఎంఈఓ బట్టు రాజేశ్వర్



ఈ సమస్యలపై పలుమార్లు సంబంధిత బీసీ వెల్ఫేర్ రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ఉన్నతాధికారుకు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లా.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



బాల్కొండ : చెక్కులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



పోతంగల్

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం అందజేశారు. 16 మందికి 5,48,500(ఐదు లక్షల నలభై ఎనమిది వేల ఐదు వందల రూపాయలు ముత్యాల సునీల్ కుమార్ కృషితో అందజేసినట్టు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, పార్టీ నాయకులు యునుస్, కుందారపు శ్రీనివాస్,పుప్పాల విద్యా సాగర్,షేక్ వాహబ్,వివేక్,సయ్యద్ మాజారోద్దీన్,వడ్ల రాజేశ్వర్,బండి మల్లేష్ యాదవ్,దొన్పాల్ సాయన్న,వినేశ్,సయ్యద్ ఇంతియాజ్, సయ్యద్ షోయబ్,మెట్టు అశోక్, ముజీబ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని జలాల్‌పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను అందజేశారు. బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్‌రెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గడచందం కల్పన అనిల్, మాజీ ఉప సర్పంచ్ లింభారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడచంద ప్రదీప్, లిఫ్ట్ చైర్మన్ గడ్డం గంగారెడ్డి, నాయకులు జక్క పెద్ద నడిపి నరసారెడ్డి, చిట్టి భూమన్న, ఎంబరి నాగేష్, బొమ్మ శశికాంత్, కత్తి భోజన్న, సుధాపల్లి, నితీష్ పాల్గొన్నారు.

వర్ని :చందూర్ మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణి చేశారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సురేష్ బాబా, మాజీ సర్పంచ్లు కే.సాయిరెడ్డి, బి.సత్యనారాయణ, మేడిపల్లి రవి, మార్కెట్ కమిటి డైరెక్టర్ సుధాకర్, నాయకులు రాజారెడ్డి, కోటగిరి అశ్విని టీచర్ సాయిలు పాల్గొన్నారు.



వర్ని : చెక్కులు అందజేసిన పోచారం

పోతంగల్ :కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోటగిరి సుదర్శన్, సీహెచ్ అశోక్‌రెడ్డి, రేణి సాయిలు, గణేశ్, గంగారం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

భీంగల్ రూరల్:మండలంలోని జాగిర్యాల్, పురాణిపేట్ గ్రామాల్లో ముత్యాల సునీల్ కుమార్ చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పలువురు బాధితులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోదిరే స్వామి,పల్లె శేఖర్, డైడి.సురేష్,సీరం అను సాగర్, శివ క్రాంతి, తోట. గణేష్, మోహన్, ఎల్లోళ్ల సాయమ్మ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాల్కొండ: జలాప్‌పూర్‌లో..



భీంగల్‌రూరల్...

పేకాట ఆడుతున్న ఆరుగురి వ్యక్తుల అరెస్టు

- 17,838 రూపాయల నగదు స్వాధీనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని రెండవ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 17,838 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్టు రెండవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యాసీర్ అరాఫత్ బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి నమ్మదగిన సమాచారం మేరకు దారుగల్లీలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను ఇబ్రహీం, జవీద్, మోసిన్, జీయొద్దిన్, అమీరొద్దిన్, షబ్బీర్‌లను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. వారి దగ్గర నుంచి రూ.17838 నగదు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నరన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని పిప్రీ గ్రామంలో మంగళవారం రాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ గౌడ్ బుధవారం తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.8,450 నగదు, ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

మద్యం మత్తులో కన్నతల్లిపై దాడి, ఆత్మహత్య

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిజామాబాద్ నగరంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యానికి బానిసైన యువకుడు మత్తులో కన్నతల్లిపై దాడి చేసి అనంతరం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుతినగర్ కంఠేశ్వర్ బైపాస్ ప్రాంతంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పాపి విష్ణు(21) మంగళవారం మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. మత్తులో తన తల్లిపై దాడి చేసి ఇంటి మొదటి అంతస్తులోని గదిలోకి వెళ్లి ఉరేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

కామారెడ్డి రైల్వే స్టేషన్ నుంచి బాలిక అదృశ్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్



కామారెడ్డి రైల్వే స్టేషన్ నుంచి బాలిక అదృశ్యం అయినట్టు నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయిరెడ్డి బుధవారం తెలిపారు. రైల్వే ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని కిన్వట్ తాలుకాలోని అప్పారావుపేటకు చెందిన సిరిగోలే ఎర్రన్న ప్రస్తుతం హైదరాబాద్‌లోని లింగంపల్లిలో ఉంటున్నారు. ఎర్రన్న తన అన్న కూతురు మహి(7)ని తీసుకొని హైదరాబాద్ నుంచి కామారెడ్డికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో వచ్చే సరికి రైలు ఆలస్యం కావడంతో అక్కడే టికెట్ కౌంటర్ వద్ద పడుకున్నారు. ఉదయం లేచి చూసేసరికి తన కూతురు కనిపించక పోవడంతో చుట్టు పక్కల ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. ఎర్రన్న తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించాగా మహీ రాలేదని చెప్పడంతో రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సాయిరెడ్డి పేర్కొన్నారు. బాలిక ఎవరికైనా కనిపిస్తే 8712658591 నంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం అందించాలని ఎస్ఐ పేర్కొన్నారు.

గంజాయి పట్టివేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలో నిషేధిత గంజాయిని తరలిస్తున్న ఓ యువకుడిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ పోలీసులు మంగళవారం రాత్రి పట్టుకున్నారు. నగరంలోని చంద్రశేఖర్ కాలనీకి చెందిన ఎండీ సాబేర్, గౌతంనగర్‌కు చెందిన అఫ్సర్ అనే యువకుడితో కలిసి గంజాయి విక్రయిస్తుండగా ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో సిబ్బంది పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 550 గ్రాముల గంజాయి, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విక్రయించిన సాబేర్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

పిడిఎస్ బియ్యం పట్టివేత



పట్టుకున్న పీడీఎస్ బియ్యం

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలో పిడిఎస్ బియ్యం గోదాంపై సిసిఎస్ పోలీసులు ఏసిపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో మెరుపు దాడులు బుధవారం నిర్వహించారు. గోదాంలో నిల్వ ఉంచిన 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్టు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి హ్యూమన్ రైట్స్‌ను సంప్రదించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

వరల్డ్ హ్యూమన్ రైట్స్ హైదరాబాద్‌లో తెలంగాణ సరస్వతా పరిషత్ కింగ్ కోటిలో నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫర్ మూమెంట్ జాతీయ అధ్యక్షులు షేక్ అర్షద్ ఖాన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించినట్టు జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనీఫ్ వినోద్‌లు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టులో, హైకోర్టులో కొన్ని వేల సంఖ్యలో కేసులు పరిష్కారం కాలేక సామాజిక వ్యక్తులకు న్యాయం జరిగే ఉద్దేశంతో వ్యక్తి హ్యూమన్ రైట్స్ కమిషన్‌ను ఆశ్రయించడం జరుగుతుందన్నారు. మానవ



సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు

హక్కుల కమిషన్‌పై వినియోదారుడు సంతృప్తి చెందాలని జిల్లాలో మీరు చేస్తున్న సేవలకు జిల్లాలో మీకు ఎదురయ్యే సమస్యలకు మీయొక్క జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను నేరుగా వారి దగ్గరికి వెళ్లి కలవాలన్నారు. తెలంగాణలోని 33 జిల్లాలలో గతంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో జిల్లాకి ప్రథమ ఐకాన్ అవార్డును ఇవ్వడం జరిగింది. జిల్లాను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తెలంగాణలోని 33 జిల్లాల అధ్యక్ష ఉపాధ్యక్షులు కలిసి జిల్లాను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎస్ కే.అనీఫ్. వినోద్‌ని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఏదైనా సమస్యలు వుంటే 9848489030, 99662 98163 నెంబర్‌లకు ఫోన్ చేసి సంప్రదించాలని వారు కోరారు.

ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలి

జిల్లా ఆదివాసి నాయకపోడ్ సంఘం

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా ఆదివాసీ నాయకపోడ్ సేవ సంఘం అధ్యక్షులు గాండ్ల రాంచందర్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం బుధవారం పట్టణంలోని పెర్కిట్ భీమన్న మందిరం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు లిబండారి భోజన్న హాజరై మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ఉన్నత చదువుల కోసం అంబేద్కర్ ఓవర్సీస్ పథకం వాడుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని, జాతి సంస్కృతి సాంప్రదాయాలు పాటించాలని, అందరూ ఐక్యతగా ఉండి రాజకీయంగా కూడా అభివృద్ధి చెందాలని అన్నారు. ఉద్యోగ సంఘం అధ్యక్షులు పుట్ట రాజేశ్వర్, సేవ సంఘం ప్రధానకార్యదర్శి కోసేడుగు రవి కుమార్, సేవా సంఘం కోశాధికారి శానం పవన్ కుమార్, ఉద్యోగ సంఘం కార్యనిర్వాక అధ్యక్షులు కొండ్రు నవీన్, కోశాధికారి ఐలాపూర్ రాజు, జిల్లా బాద్యులు, జిల్లాలోని నాయకపోడ్ కుల సంఘం పెద్ద మనషులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గాండ్ల రాంచందర్

గోపాల్‌పేట్‌లో అయ్యప్ప మహా పడిపూజ



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మడలంలోని గోపాల్‌పేట్‌లో బుధవారం రోజు అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రం గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజను వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

అనాథాశ్రమానికి విరాళం



విరాళం అందజేత

నవతెలంగాణ-మద్నూర్

హైదరాబాద్ అన్నాసాగర్ కాలనీ ఘట్కేసర్ యాదగిరిగుట్ట హైవే అమ్మానాన్న అనాథ సేవ ట్రస్టుకు మండల కేంద్రానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ సంతోష్ మేస్త్రి ట్రస్ట్ సభ్యులకు రూ.21,116 విరాళంగా అందజేశారు. పెద్ద మొత్తంలో అనాథ ట్రస్టుకు విరాళాన్ని అందజేసిన సివిల్ కాంట్రాక్టర్ సంతోష్ మేస్త్రిరికి ట్రస్ట్ చైర్మన్ గగనం సాయి నారాయణ బృందం విరాళాధాతకు అభినందించి సన్మానించారు. సివిల్ కాంట్రాక్టర్ సంతోష్ మేస్త్రికి గ్రామస్తులు అభినందించారు.



పిట్లం: చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు



లింగంపేట్: కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు



ఎల్లారెడ్డి: చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్



తాడ్వాయి: కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు

ప్రేమ, దయ, శాంతి.. క్రీస్తు

- ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం
- క్రిస్మస్ వేడుకల్లో పలువురు

ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి సదా ఆచరణీయమని పలువురు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా క్రిస్టమస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇప్పటికే ముస్తాబు చేసిన చర్చ్‌లల్లో కేక్‌కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్‌లు ఏసుక్రీస్తు బోధనలు వినిపించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

నవతెలంగాణ-విలేకరులబృందం

సదాశివనగర్ : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రేమ దయ శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి సదా ఆచరణీయమని అన్నారు. క్రీస్తు పుట్టిన సందర్భంగా మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పద్మాజివాడి, దగ్గి, ముద్దోజు వాడి, సదాశివనగర్, అడ్లూరు ఎల్లారెడ్డి తదితర గ్రామాల్లో క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

గాంధారి : మండల కేంద్రంలోని రెండు చర్చిల్లో ఏసుక్రీస్తు పుట్టినరోజు పురస్కరించుకొని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్లు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేద క్రిస్టియన్స్‌లకు దుస్తులు పంపిణీ చేశారు.

నాగిరెడ్డిపేట్ : నాగిరెడ్డిపేట మండల కేంద్రంల పాటు ఆయా గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో చర్చిలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిలో గత రెండు రోజుల నుండి నూతన అలంకారాలతో మెరిసిపోతున్నాయి.

ప్రజలను శాంతి సన్మార్గంలో నడిపించాలి: ఎమ్మెల్యే

పిట్లం : ప్రజలకు శాంతి సన్మార్గంలో నడిపించాలని జూక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చి తో పాటు ఆయా చర్చిలలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కేంద్రంలోని సిఎస్ ఐ , ప్రేయర్ పవర్ , క్రీస్తు సాహస ప్రార్థన మందిరాలలో జయరాజ్ , థియేడర్ , జయ కిరణ్ పాల్ బైబిల్ వాక్యోదేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , అడ్వకేట్ రామ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ ఇమ్రోజ్ , క్రైస్తవ సోదరులు ఇమ్మానుయేలు , బుర్రం బాలరాజ్ , గులాని జీవరత్నం , అబ్రహం , సాలెం రాజ్, జోసెఫ్ , మైసయ్య , యాకోబ్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి(లింగంపేట్): క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో .సెయింట్ అండ్రూస్ చర్చ్ ఫాదర్‌బి ప్రభాకర్, షాలోమ్ చర్చ్ పాస్టర్‌బిజాన్ భాస్కర్, మరియు. ఏద వర్షిప్ సెంటర్ పాస్టర్స్ బిచారి, బిందు పలు చర్చిలలో పాస్టర్ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొన్నారు. మన జీవితంలో జరిగే ప్రతిదానిలో ప్రతి విషయంలో మంచిని మాత్రమే స్వీకరించాలని దైవ సన్నిధిలో ఉన్నప్పుడు మనస్సు ఏకాగ్రతతో, అంత్ఃకరణ శుద్ధితో దేవున్ని ప్రార్థించుకోవాలన్నారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి సామెల్, మాజీ సొసైటీ చైర్మన్ బోండ్ల సాయిలు, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భిక్కనూర్ సంజీవరెడ్డి తదితరులున్నారు.

లింగంపేట్ : మండలంలోని రాంపూర్, కోర్పోల్, మోతే, పోల్కంపేట్, పరమళ్ళ, శెట్టిపల్లి, శెట్టిపల్లి, లింగంపేట్ మండల కేంద్రంలో జీవధాన్ చర్చ్ సాలెంతో పటు తదితర చర్చల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. క్రిస్మస్ వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్, సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య ఎదుల్, అశోక్, నాయకులు కౌడ రవి, రఫీ, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల కేంద్రంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నట్టు సీఎస్ఐ చర్చ్ పాస్టర్ టి.రవీందర్ బుధవారం తెలిపారు. క్రీస్తు చరిత్ర తెలుసుకొని కేక్ కట్‌చేసి, మిఠాయిలు పంచుకున్నట్టు పేర్కొన్నారు. పిల్లల వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంబిర్ శ్యాంరావు, ఉపాధ్యాయులు రామ గోనుల్ల రాజా గౌడ్ స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ కొండల్‌రెడ్డి, కొత్తపల్లి నవీన్, స్వామి దాసు, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.







మేకపై చిరుత దాడి

- సోషల్ మీడియాలో వైరల్



చిరుత అడుగులను గాలిస్తున్న అధికారి

నవతెలంగాణ-ఆర్మూర్(నందిపేట్)

నియోజకవర్గంలోని నందిపేట మండలంలోని మాయాపూర్ గ్రామ శివారు అటవీ ప్రాంతంలో గుట్ట వద్ద గొర్రెల మందపై పులి పిల్ల దాడి చేసి గాయపరిచిందని గ్రామానికి చెందిన గొర్రెల కాపరి పోతన్న సోషల్ మీడియా ద్వారా తెలిపారు. బుధవారం అటవీశాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు అటవీ ప్రాంతంలో గుట్టపై పులి అడుగుజాడల ఆనవాళ్లను వెతికారు. ఇక్కడ పులి ఆనవాళ్లు కనిపించలేదని ఫారెస్ట్ అధికారి సుధాకర్ తెలిపారు. కాగా మేకపై దాడి చేసింది వేరే జంతువు అయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. రైతులు తమ పంట పొలాల వద్ద పంటలను రక్షించేందుకు విద్యుత్ తీగలను అమర్చవద్దని, గొర్ల కాపరులు తమ గొర్లను అటవీ ప్రాంతంలోకి మేపడానికి తీసుకెళ్లవద్దని హెచ్చరించారు. వన్యప్రాణులు విద్యుత్ షాక్‌తో మృతి చెందితే రైతులపైన అటవీశాఖ యాక్ట్ కింద చర్యలు చేపడతామని తెలిపారు.

పుస్తేమట్టెల వితరణ



పుస్తెమట్టెలు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి (మాచారెడ్డి)

మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో పాపగారి ఇందిరా కీ.శే ఎల్లయ్య కుమార్తె భవాని వివాహానికి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మినుకురి బ్రహ్మానందరెడ్డి పుస్తెమెట్టెలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో ఆడపిల్ల పెండ్లికి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే నూతన వధూవరులు కలకాలం పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించరు. కార్యక్రమంలో ఇందూరి నరేష్ గౌడ్, శేఖర్ గౌడ్, శివయ్యపల్లి దేవరాజ్, దేవొళ్ళ చరణ్‌గౌడ్, శివ్వగారి నర్సింలు, అక్కి బాలరాజు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

సడక్‌పై చదువులు

- బజార్ కెక్కిన విద్య బోధన
- కేజీబీవీ విద్యార్థులకు తీవ్ర నష్టం పట్టించుకోని ప్రభుత్వం
- ఆగిపోయిన మధ్యాహ్నం భోజన బిల్లులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె బుధవారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. నిరవధిక సమ్మె నిరసన కార్యక్రమంలో భాగంగా సడక్‌పై చదువులు చెప్పే కార్యక్రమాన్ని నిర్వహించారు. బడిలో ఉండవలసిన ఉపాధ్యాయులు బజారునెక్కి తమ సమస్యల కోసం పోరాటం చేస్తున్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్ బోధన, బోధనతర, డిఒపి స్థాయిలో సిబ్బంది, ఎంఆర్సీ స్థాయిలో వుండే ఎంఐఎస్ కోఆర్డినేటర్, ఐఆర్పి, కంప్యూటర్ ఆపరేటర్, మెసెంజర్, సీఆర్పీలు, పీటీఐలు తమ విధులు ఏ విధంగా నిర్వహిస్తున్నారో ప్రదర్శించారు. తమ ఉద్యోగుల పాత్ర విద్యాశాఖలోనే కీలకమైనదని పేద విద్యార్థులకు, అమ్మానాన్న లేని పిల్లలకు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, బడి బయట పిల్లలకి విద్యా బోధన, ఇతర సేవలను అందిస్తున్న తీరును వ్యక్తపరిచారు. సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. విద్యా శాఖలో విలీనం చేయాలని, తమను రెగ్యులర్ చేయాలని తెలిపారు. అప్పటివరకు వెంటనే పేస్కెల్ అమలు చెయ్యాలని కోరారు. 30న నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను చర్చించాలని ప్రభుత్వానికి ఉద్యోగులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్, మహిళా అధ్యక్షురాలు వాసంతి, నాయకులు శ్రీధర్, రాములు, సంతోష్ రెడ్డి, శైలజ, వనజ, రమేష్, కాళిదాసు, సాయిలు, వీణ, లావణ్య, శ్రీను, శ్రీవాణి, రాణి, దినేష్, లింగం, కృష్ణ, సంజీవ్, శంకర్, సాయిరెడ్డి, 500 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.





నిరసనల్లో భాగంగా ఉన్నతాధికారులు తమపై ప్రవర్తిస్తున్న తీరును స్కిట్ రూపంలో ప్రదర్శిస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

ఒత్తిడికి గురిచేయడంతోనే

గుండెపోటుతో అటెండర్ మృతి...?

- బాధిత కుటుంబీకుల ఆరోపణ
- జూనియర్ కాలేజీలో పలువురు అధ్యాపకుల తీరుపై అనుమానాలు
- విచారణ చేపడితే వివరాలు తెలిసే అవకాశం

నవతెలంగాణ-రామారెడ్డి

రామారెడ్డి మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీలో అటెండర్‌గా పని చేస్తున్న బల్వీర్‌సింగ్(58) గుండెపోటుతో మృతిచెందగా.. కాలేజీలో పలువురు లెక్చరర్‌ల వేధింపులతోనే మృతిచెందినట్టు కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. కుటుంబీకుల వివరాల ప్రకారం.. బల్వీర్ సింగ్ గత తొమ్మిది సంవత్సరాల పైబడి నుంచి కళాశాలలో అటెండర్‌గా పనిచేస్తున్నారు. రూపాయి రూపాయి పోగు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా.. కాలేజీలోని ఓ లెక్చరర్ ఆర్థిక ఇబ్బందులకు గురై డబ్బులు అడగటంతో చే బదులుగా కొంత డబ్బు ఇచ్చినట్టు సమాచారం. కాగా సదరు లెక్చరర్ ఆ డబ్బులను ఎంతకీ తిరిగి ఇవ్వకపో వడంతో నోటీసులు పంపాడు. దీంతో అప్పటి నుంచి అటెండర్ మీద కక్ష కట్టిన పలువురు అధ్యాపకులు సూటిపోటి మాటలతో ఎత్తిపొడిచేవారని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. మెమోలు జారీ చేపిస్తామని, సస్పెండ్ చేయిస్తామని ఒత్తిడికి గురి చేసేవారని వాపోయారు. శనివారం సైతం ప్రార్థన సమయంలో అందరి ముందు మందలించడంతో ఆయన తీవ్ర మనోవేదనకు గురై ఆదివారం గుండెపోటుతో మృతిచెందినట్టు కుటుంబీకులు తెలిపారు. విచారణ చేపట్టి బాధితులపై చర్య తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. అటెండర్ భార్య అనారోగ్యంతో మంచాన ఉందని, ఇచ్చిన డబ్బులను తిరిగి ఇప్పించాలని బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

ఘటనపై ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా అలాంటిది ఏమీ లేదని, అనారోగ్యం తో పాటు, గుండె పోటు తో మృతి చెందాడని తెలిపారు. సెలవుల తరవాత పూర్తి స్థాయి విచారణ చేపడుతామని తెలిపారు.



మంచాన పడ్డ అటెండర్ భార్య

గాయపడిన మున్సిపల్ కార్మికుడు మృతి



నవతెలంగాణ-రామారెడ్డి

రోడ్డు ప్రమాదంలో గాయపడిన కామారెడ్డి మున్సిపల్ కార్మికుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం రాత్రిమృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రంగంపేట గ్రామానికి చెందిన పసుపు రేవన్ కుమార్ (25) కామారెడ్డి మున్సిపల్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. సోమవారం మున్సిపల్‌లో పని ముగించుకొని రంగంపేట వస్తుండగా గ్రామ శివారులో అతివేగంగా వెళ్తున్న ట్రాలీ ఆటో బైక్ను ఢీకొట్టడంతో రేవన్ కుమార్ గాయాలతో పడి ఉండడంతో , స్థానికుల సమాచారం మేరకు కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కామారెడ్డి తరలించగా, మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ తరలించారు. అప్పటికే అతను చనిపోయాడని వైద్యులు తెలిపినట్లు మృతుడి తాత పసుపు బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలి

- మండల కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-గాంధారి

అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తూర్పు రాజు మాట్లాడుతూ.. అమీషా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన పార్లమెంటులో చేసిన వాక్యాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు వెనుక తీసుకునే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్, వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, గాంధారి మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు సర్దార్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి లైన్ రమేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కామెల్లి బాలరాజ్, మదర్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిస గణేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పరిపాలనలో ప్రజలందరికీ ఒకే న్యాయం

- జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రజా పరిపాలనలో ప్రజలందరికీ ఒకే న్యాయం ఉంటుందని, అందులో భాగంగానే సినీ హీరో అల్లు అర్జున్ పై కేసు నమోదు అయిందని ప్రతిపక్షాలు గమనించాలని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ప్రతిపక్షాలకు డబ్బున్న సంపన్నులే ముఖ్యమా, ప్రజల సమస్యలతో సంబంధం లేదా అని ప్రశ్నించారు. పేద తల్లి చనిపోయి, కుమారుడు ఆసుపత్రిలో మృతువుతో పోరాడుతుంటే, మానవత్వం చూపించవలసిన ప్రతిపక్షాలు, ఆరోపణలు ఎదుర్కొంటున్న సంపన్నుల పక్షాన కోట్లాడడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇకనైనా ప్రతిపక్షాలు పేద ప్రజలపై అనవసరపు రాజకీయాలు చేయడం మానుకోవాలని, ప్రజా పాలనలో చట్టం తన పని తాను చేసుకుంటుందని, చట్టానికి ధనిక పేద వ్యత్యాసాలు ఉండవని, సినీ తారలు మానవత్వంతో ఉండాలని, ప్రజానీకం లేనిది సమాజంలో ఏదీ లేదని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా సబ్బండవర్ణాలకు ఒకే న్యాయాన్ని కల్పించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, అది రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని పేర్కొన్నారు.

అక్రమ ఇసుక రవాణా నియంత్రణ

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలో బుధవారం తెల్లవారుజామున 2 గంటలకు ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక రెవెన్యూ పోలీసు బృందం, పెట్రోలింగ్ చేస్తుండగా అక్రమ ఇసుక లోడుతో ఉన్న టిప్పర్ పట్టుకొని కోటగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు తహసీల్దార్ జె.మల్లయ్య తెలిపారు. ఇట్టి టిప్పర్‌కు సయ్యద్ ఇర్షాద్ తండ్రి పాషా యజమాని అని తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం

నవతెలంగాణ-బాల్కొండ

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో బుధవారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం యావే మినిస్ట్రీ ఆధ్వర్యంలో గ్రామ పారిశుధ్య కార్మికులకు కాళ్ళు కడిగి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్ డేవిడ్ రాజు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


కార్మికులను సన్మానించిన పలువురు

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష 9 వేల 5 వందల విరాళం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలకేంద్రంలో నిర్మిస్తున్న నూతన అయ్యప్ప ఆలయానికి గ్రామానికి చెందిన ఆడ్లగట్ల ప్రతాప్ అరుణ దంపతుల కూతురు సాహితి తమ వంతుగా రూ.లక్ష 9వేల 5వందలు విరాళంగా అందజేశారు. బుధవారం విరాళం మొత్తాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బద్దం రాజశేఖర్, సురంగి చంద్రశేఖర్, అయ్యప్ప మాల ధారణ స్వాములు రవి స్వామి, జితేందర్ స్వామి, మణికంఠ స్వామి, తదితరులు పాల్గొన్నారు.


ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

నిలిచిపోనున్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలోగల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు ఈనెల 28 నుండి 31 వరకు నిలిచిపోనున్నాయి, వినియోగదారులు సహకరించాలని మోపాల్ శాఖ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నిహారిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ ఆర్థిక సేవల విభాగం మార్గదర్శకాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకునీ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం చేయనున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా నాలుగు రోజులు బ్యాంక్ సేవలతో పాటు యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్, చెక్ క్లియరింగ్ పూర్తిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్దిదారుడికి అందజేశారు. మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతో మండల కేంద్రానికి చెందిన అల్తాఫ్ హుసేన్ కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 18వేల రూపాయలు మంజూరైనట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎం ఎ.షాహీద్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్, మాజీ ఎంపిటిసి సభ్యులు మొహమ్మద్ ఇష్తేఖరోద్దీన్, హాస్టల్ రియాజ్, ముజీబొద్దీన్ పాల్గొన్నారు.

బుర్రకథ కళాకారుడు చౌకే లింగంకు సన్మానం


సన్మానించిన పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ యువ కలావాయిని సారేపల్లి కొండలరావు సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు, పట్టణవాసి చౌకె లింగంను రవీంద్రభారతిలో బుధవారం నగదు పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సభాధ్యక్షులు సాంస్కృతిక బంధు సారేపల్లి కొండలరావు, ముఖ్య అతిథుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె.వి.రమణాచారి, అతిథులు సంగీత నాటక అకాడమీ చైర్మన్ డాక్టర్ అలేఖ్య పుంజాల, సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు వారి సతీసమేతంగా వచ్చి విజయవంతం చేసిన కళాకారులందరికి ప్రత్యేక కళాభివందనాలు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు.

బైక్ దొంగ అరెస్ట్

- ఐదు బైకుల రికవరీ


బైక్‌లు, చోరి చేసిన దొంగను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్‌లో బైక్‌లను దొంగతనం చేసిన బైక్ దొంగను అరెస్ట్ చేసినట్లు ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ రఘుపతి బుధవారం తెలిపారు. ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. బైక్లను చోరీ చేస్తున్న నిందితుడిని ఒకటో టౌన్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మాక్లూర్ మండలం మామిడిపల్లికి చెందిన కరిపె సుమన్ జులాయిగా తిరుగుతూ నిజామాబాద్, కోరుట్ల, నవీపేట్ మండలాల్లో బైకు చోరీ చేశాడు. మంగళవారం వాహనాల తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా కనిపించడంతో పట్టుకున్నారు. సుమన్‌ను విచారించగా బైక్‌లను చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. ఆయన వద్ద నుంచి ఐదు బైకులు రికవరీ చేసి కోర్టు ఎదుట హాజరుపర్చారు. బైక్‌ల విలువ 2.5 లక్షలు ఉంటుందన్నారు.

తేజస్ డిఫెన్స్ అకాడమీ క్యాలెండర్ ఆవిష్కరణ



అకాడమీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పలువురు

నవతెలంగాణ-నవిపేట్

మండలంలోని నందిగాం గ్రామంలో గజ్వేల్ సిఐముత్యంరాజు తేజస్ డిఫెన్స్ అకాడమీ అండ్ జూనియర్ కాలేజీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ ముత్యంరాజు మాట్లాడుతూ అకాడమీ కరీంనగర్‌లో స్థాపించిన ఆనతికాలంలోనే సుమారు రెండువేలమంది విద్యార్థులను డిఫెన్స్ రంగంలో ఉన్నత స్థాయిలో చేర్చి సేవా దృక్పథంతో అంకితభావంతో పనిచేస్తున్న సంస్థ తేజస్ డిఫెన్స్ అకాడమీ అని తెలిప్నారు. నిరుపేద విద్యార్థులకు ఆర్మీ క్యాంపులలో ఉచితశిక్షణ, వసతి అందించడం గొప్పవిషయమని అన్నారు. కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.కమలాకర్ రావు, సిఐఎస్ఎఫ్ రిటైర్డ్ సబ్ ఇన్‌స్పెక్టర్ నాగారావు, జీవన్ రావు, జన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంజీవ్, నాయకులు హన్మంత్ రావు, అంతయ్యోల్ల ప్రభాకర్ రావ్, నాగారావ్ పాల్గొన్నారు.


బోధన్: చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు


డిచ్‌పల్లి: క్రిస్మస్ వేడుకలను నిర్వహించిన క్రైస్తవులు


కమ్మర్‌పల్లి: చర్చిలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

ఏసు క్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయం

నవతెలంగాణ-విలేకరులబృందం

క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరులు బుధవారం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నాపెద్ద అందరూ నూతన వస్త్రాలను ధరించి చర్చిలకు వచ్చి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. చర్చిల ఫాదర్లు ఏసుప్రభు జీవిత చరిత్ర గురించి సందేశాన్ని ఇచ్చారు కేక్‌లు కట్‌చేసి ఏసుక్రీస్తు గీతాలను ఆలపించారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

బోధన్ : క్రిస్మస్ పండగ వేడుకలను బుధవారం బోధన్ మండలంలో క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఊట్ పల్లి, జాడిజమాల్ పూర్ గ్రామాల చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని చర్చిలకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కేక్‌లను అందించగా నాయకులు కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ప్రారంబించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు టప్పా సాయిలు, డివి సంతోష్, సాయిరెడ్డి, భాస్కర్ రెడ్డి, అశోక్ రెడ్డి, బళ్లేపు నర్సయ్య, అహ్మద్ పాషా, జమీల్, పెంటయ్య పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లో గల సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పట్టణ సీఐ వెంకటనారాయణ.

మండలంలోని ఏ ఆర్ పి క్యాంప్, పోచారం, వడ్డేపల్లి, ఎడపల్లి తో పాటు ఇతర గ్రామాలలో బుధవారం క్రైస్తవ సోదర సోదరీమణులు ఘనంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు చర్చిలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కేంద్రంలోని బెతానియా ఫిలోసాఫీ చర్చి ఫాదర్ తిమోతి రాజు ఏసుప్రభు జీవిత చరిత్ర గురించి వివరించారు.

డిచ్‌పల్లి : మండలంలోని సిఎంసి,సిఎం ఎస్ తోపాటు ఆయా చర్చ్ లలో బుదవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు అంబరాన్ని అంటాయి..

కమ్మర్‌పల్లి : వేల్పూర్ మండల కేంద్రంలోని జీసస్ క్రైస్ట్ చర్చిలో బుధవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రేగుల రాములు, బద్దం చిన్నారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ శేఖర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి నీరెడ్డి భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని బాగేపల్లి చర్చిలో క్రిస్టమస్ పండుగ విశిష్టత గురించి చర్చి ఫాదర్ బి. ప్రశాంత్ తెలిపారు. ఆరాధనలో చర్చ్ కమిటీ సభ్యులు అలిగే అభిషేక్, సిరిగిరి స్వామి దాస్, అలిగే దేవరాజ్, బొక్కిన రాహుల్, అలిగే సంతోష్, సిరిగిరి వినయ్, అలిగే మోహన్, స్త్రీల మైత్రి సంధ్యారాణి, అలిగే సురేష్, అలిగే శాంసన్, లాజర్, సంజీవరావు, జాన్ పాల్గొన్నారు.

ఆర్మూర్ : మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలోగల అగాపే వర్షిప్ సెంటర్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా చర్చి సభ్యులు గీతాలను ఆలపించారు. నృత్యాలు చేస్తూ, తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సంఘ కాపరి బ్రదర్ రమేష్ జాన్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ ప్రకాష్ వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంజయ్, శశి, ఉదయ్, నిస్సి, అభిషేక్ రాఫా, ప్రభు, రమేష్ ,ఇసాకు, నాగబాబు, నాయకులు పాల్గొన్నారు.

ఎడపల్లి చర్చిలో కెప్టెన్ కరుణాకర్ రెడ్డి పెళ్లి రోజు వేడుకలు.

ఎడపల్లి : మండల కేంద్రంలోని చర్చిలో కెప్టెన్ కరుణాకర్ రెడ్డి పెళ్లి రోజు శుభ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే వార్షికోత్సవ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కెప్టెన్ కరుణాకర్ రెడ్డి ముఖ్య అనుచరులు పాల్గొన్నారు.


రెంజల్: చర్చిలో ప్రార్థలను చేస్తున్న క్రైస్తవులు


ఆర్మూర్‌లో...


ఎడపల్లిలో...

దేశం గర్వించదగ్గ నాయకుడు అటల్ బిహారి వాజ్‌పేయి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

దేశం గర్వించదగ్గ నాయకుడు అటల్ బిహారి వాజ్‌పేయి అని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని మాట్లాడారు. భారతరత్న, స్వతంత్ర సమరయోధులు, క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర వహించిన వ్యక్తి అటల్‌జీ అని అన్నారు. రాజకీయంగా ప్రజల్లో చైతన్యం కోసం దేశ అభివృద్ధే లక్షంగా ప్రజా సేవే మార్గంగా ఏర్పాటు చేసిన జన్ సంఘ పార్టీ అధ్యక్షులుగా, తరువాత భారతీయ జనతా పార్టీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి పార్టీ అధ్యక్షులుగా పని చేసి, రెండు ఎంపీ స్థానాలకె పరిమితం ఉన్న పార్టీని ప్రభుత్వం స్వాతహాగా ఏర్పాటు చేసేలాగా కృషి చేసిన గొప్ప రాజనీతి పరుడు అటల్ జీ అని కొనియాడారు. ఆయననాయకత్వంలో భారతదేశంలో విద్య, వైద్యం మౌలిక సదుపాయాల కల్పనకు బాటలు వేశారని అన్నారు. అటల్ జీ సేవలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయన జన్మదినం సందర్భంగా సూపరిపాలన దినంగా అధికారికంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేటి యువ తరం, రాజకీయ నాయకులు అందరు అటల్ జీ ని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి, అటల్‌జి, అద్వానీ కలలు కన్నా జాతీయ పునరనిర్మాణం కోసం అందరు కలిసి పని చేయాలని దేశ పౌరులందరు ఒక ప్రతిజ్ఞ (దీక్ష)తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అటల్ చిత్రపటానికి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపాల్ శానిటేషన్ సిబ్బందికి సన్మానం చేశారు. అలాగే ఎస్సి మోర్చా ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ లోని స్నేహ సొసైటీలో పిల్లలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ, న్యాలం రాజు బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


వాజ్‌పాయి చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించిన ఎమ్మెల్యే

మాజీ ప్రధాని వాజ్‌పేయి శతజయంతి వేడుకలు

ఆర్మూర్ : పట్టణ బిజెపి శాఖ అధ్యక్షులు ద్యాగ ఉదయ్ ఆధ్వర్యంలో అజాతశత్రువు, భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి "సుపరిపాలన దినోత్సవం" నిర్వహించినారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధులు జెస్సు అనిల్ కుమార్, కలిగోట గంగాధర్, బిజెపి సీనియర్ నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజ్‌పేయి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడ్డారన్నారు. విలువలతో కూడిన వాజ్‌పేయిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధి కోసం సబ్ కా సాత్, సబ్ కా వికాస్ నినాదంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు పొల్కం వేణు, పులి యుగంధర్, బిజెపి సీనియర్ నాయకులు ఆకుల రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు విజయానంద్, పట్టణ ఉపాధ్యక్షులు మీసాల రాజేశ్వర్, కార్యదర్శి ఖాందేశ్ ప్రశాంత్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలిగోట ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి ఉదయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతిని జాతీయ సుపరిపాలన దినోత్సవాన్ని బుధవారం బోధన్ పట్టణంలో బీజేపీ నాయకులు నిర్వహించారు. ఈ సంధర్బంగ బిజెపి బోధన్ పట్టణ ప్రణవన కార్యదర్శి కందకట్ల వాసు ఆధ్వర్యంలో 15వ వార్డు పాన్ గల్లిలో వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు హన్మాండ్లు, చారి, తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ : మండలకేంద్రంలో బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు అంబటి నవీన్ అధ్యక్షతన భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి శతజయంతిని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని వాజ్ పాయ్ దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు.

కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తోట చిన్నయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆరెపల్లి నర్సయ్య,బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కం శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు మగ్గిడి లింగం, తదితరులు పాల్గొన్నారు.

మనుధర్మంతోనే అసమానతలు

- దళిత, బహుజన, అభ్యుదయ సంఘాలు
- మను ధర్మ ప్రతుల దహనం

నవతెలంగాణ-ఆర్మూర్

మను అధర్మాన్ని మంట కలుపుదాం -సమ సమాజాన్ని నిర్మిద్దామని అని, భారతదేశంలో అసమానతలకు, అధర్మానికి, అమానవీయతకు కారణమైన మను(అ)ధర్మ ప్రతులను బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత, బహుజన, అభ్యుదయ సంఘాల ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ మాట్లాడుతూ 1927వ సంవత్సరం డిసెంబర్25న మహారాష్ట్రలోని కోలాబా జిల్లా మహాద్ గ్రామంలో చౌదర్ చెరువు పోరాటంలో భాగంగా మానవహక్కులను మనుషులకు నిరాకరించి, సమాజంలో అసమానతలకు, సాంఘిక వివక్షతకు, అణగారిన ప్రజల, మహిళ హక్కుల నిరాకరణకు కారణమైన మనుస్మృతిని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తగలబెట్టారని గుర్తుచేశారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఈనాటికి కూడా మెజారిటీ ప్రజల హక్కులకు భంగం వాటిల్లుతుందని అన్నారు.

భారత రాజ్యాంగాన్ని అమలు చేయడంలో పాలకులు విఫలమౌతున్నారని, రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు నేటికి పేద, బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు అందడం లేదన్నారు. చట్టసభలకు ఎన్నికవుతూ రాజ్యాంగంపై ప్రమాణంచేసి రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని మారుస్తామని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. దళితులపై, అంబేద్కర్‌పై బీజేపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే దళితుల స్వీయ రాజ్యాధికార ఆకాంక్ష అయిన పునా ఒప్పందాన్ని పునరిద్ధరించి నిరూపించుకోవాలని సవాల్ చేశారు కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కొంతం మురళీధర్, మర్ల ప్రభాకర్, చిక్కు అన్న, అగ్గు క్రాంతి, చందు, కుశ్వంత్, బాబీ, తదితరులు పాల్గొన్నారు.7


మనుధర్మ ప్రతుల దహనం చేస్తున్న పలువురు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి


మృతి చెందిన సవిత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని నెహ్రూ పార్క్ వద్ద టాటా ఏస్ ఢీకొన్న ఘటనలో మహిళ మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం.. సారంగపూర్ గ్రామానికి చెందిన పల్లె సవిత(52) బీడీలు చుడుతూ జీవనం సాగిస్తుంది. పని నిమిత్తం ఆమె బుధవారం నగరానికి వచ్చింది. నగరంలోని నెహ్రూ పార్క్ వద్ద రోడ్డు దాటుతుండగా టీఎస్ టీ7327 నంబరు గల టాటా ఏస్ డ్రైవర్ అతివేగంగా వచ్చి ఆమెను ఢీకొట్టాడు. ఈ ఘటనలో పల్లె సవితకు తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే ఆమెను నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. మృతురాలి భర్త నర్సాగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భార్యను హత్యచేసిన భర్త



నవతెలంగాణ-నిజాంసాగర్

తాగుడుకు బానిసైన భర్త.. భార్యను హత్య చేశాడు. ఈ ఘటన మహమ్మద్ నగర్ మండలంలోని ఆవుసుల తండాలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. నిజాంసాగర్ ఎస్ఐ శివకుమార్ వివరాల ప్రకారం.. ఆవుసుల తండాలో నివసిస్తున్న మోతిబాయి(55), షెర్య భార్యభర్తలు. షెర్య తాగుడుకు బానిసై భార్య మోతి బాయితో డబ్బుల విషయంలో తరుచూ గొడవలు జరిగేవి. బుధవారం కూడా షెర్య భార్య మోతి బాయితో గొడవ పడి కత్తితో నరికి చంపాడు. అనంతరం ఇంటికి తాళం వేసి నిజాంసాగర్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ మృతదేహాన్ని బాన్సువాడ ఏరియా హాస్పిటల్‌కు పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

ఏర్గట్లలో అయ్యప్ప మహాపడి పూజ



నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల మండలకేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో వినోద్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం అయ్యప్ప సేవ సమితి, గ్రామకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అయ్యప్ప సేవాసమితి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ డెవలప్ మెంట్ కో ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అయ్యప్పస్వామి మహా పడిపూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల పీఏసీఎస్ చైర్మన్ బర్మ చిన్న నర్సయ్య, మాజీ జడ్పిటీసీ గుల్లే రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేండ్ల రమేష్, తుపాకుల శ్రీనివాస్ గౌడ్, సున్నపు అంజయ్య, రొక్కెడ సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవమూర్తుల కళ్యాణం



నవతెలంగాణ-కామారెడ్డి (మాచారెడ్డి)

మార్గశిర బహుళ దశమి శుభదినం సందర్భంగా బుధవారం మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవమూర్తుల కళ్యాణం జగిత్యాల, కామారెడ్డి జిల్లాల లోనుండి వచ్చిన భక్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించరు. గతంలో వారు ఉద్యోగము, ఇతర పనులు కావాలని స్వామివారిని మొక్కుకొని వెళ్లారు వారికి ఉద్యోగము వచ్చిన వారు, అనుకున్న పనులు కావడం వలన స్వామివారిని మొక్కుబడిగా కళ్యాణోత్సవంలో పాల్గొని వారి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా జీరో దందా..!

- లైసెన్సు లేకుండా విచ్చలవిడిగా వెలిసిన దుకాణాలు
- మారుమూల ప్రాంతాలకు విస్తరించిన పత్తి వ్యాపారం
- తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువకు విక్రయం
- మార్కెట్ ఫీజుతో పాటు భారీగా నష్టపోతున్న అన్నదాతలు

అక్రమమని తెలిసినా పట్టించుకోని అధికారులు

కామారెడ్డి జిల్లాలో పత్తి విక్రయాల్లో జీరో వ్యాపారం జోరుగా సాగుతోంది. ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోకుండా.. లైసెన్సు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్నారు. రైతుల అమాయకత్వం..అవసరాలను ఆసరాగా తీసుకుంటున్న కొందరు మధ్య దళారులు అందినకాడికి దండుకుంటున్నారు. జిల్లా కేంద్రం, మండల కేంద్రాలతో పాటు మారుమూల ప్రాంతాలకు సైతం విస్తరించింది. దీంతో మార్కెట్‌కు పత్తి రాకపోవడంతో మార్కెట్ ఫీజును భారీగా కోల్పోవాల్సి వస్తోంది. వీటితో పాటు తక్కువ ధరకు విక్రయించాల్సి రావడంతో అన్నదాతలు సైతం తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. ఇలాంటి వ్యాపారం అక్రమమని తెలిసినా అడ్డుకోవాల్సిన మార్కెట్ అధికారులు మామూలుగా తీసుకుంటూ వదిలేస్తున్నారనే ఆరోపణలున్నాయి. అధికారులు ఎవరూ ఏమీ చేయలేరనే ధీమాతో మరిన్ని దుకాణాలు వెలుస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



నవతెలంగాణ- కామారెడ్డి డెస్క్

కామారెడ్డి జిల్లాలో పత్తి విక్రయానికి కేవలం మద్నూర్‌లోనే సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. కాగా జిల్లా వ్యాప్తంగా సాగైన పత్తిని అక్కడికి తరలించేందుకు రైతులకు దూరాభారం కావడంతో.. దీనిని పలువురు వ్యాపారులు క్యాష్ చేసుకుంటున్నారు. ఎక్కడపడితే అక్కడ పత్తి కొనుగోలు చేస్తూ రైతుల నుంచి అందిన కాడికి దండుకుంటున్నారు. దీంతో జీరో వ్యాపారానికి హద్దులేకుండా పోతోంది. కొన్నేండ్ల నుంచి ఈ దందా విచ్చలవిడిగా సాగుతున్నా అధికారులు అడ్డుకట్ట వేయడం లేదు. కొందరు ప్రభుత్వం నుంచి లైసెన్సు తీసుకొని వ్యాపారం నిర్వహిస్తుండగా.. అనేక మంది ఎలాంటి అనుమతులు లేకుండానే దందా సాగిస్తున్నారు. అధికారులను మచ్చిక చేసుకొని ఈ దందా సాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రస్తుతం కామారెడ్డి చుట్టుపక్కల నలువైపులా పదుల సంఖ్యలో దుకాణాలు వెలిశాయి. ఈ వ్యాపారం మండల కేంద్రాలు, మారుమూల ప్రాంతాలకు సైతం విస్తరించింది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాల్ పత్తికి రూ.7521 ధర ఉండగా.. వీరు కేవలం క్వింటాల్‌కు సుమారు రూ.6000 ధరతో మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. రైతులు ఆయా ప్రాంతాల నుంచి మార్కెట్‌కు తీసుకురావాలంటే వాహనం ఛార్జీలు అధికమయ్యే పరిస్థితి ఉండటం, పంటల నమోదులోనూ పేర్లు లేకపోవడం వంటి కారణాలతో అక్కడే తక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. మరోపక్క కొందరు కౌలు రైతులు, పోడు వ్యవసాయం చేసుకునేవారికి పట్టాలు లేకపోవడంతో సీసీఐకి విక్రయించలేని పరిస్థితి ఉంది. ఇలాంటి అనేక మంది రైతులు స్థానికంగానే విక్రయిస్తూ నష్టపోతు న్నారు. ఒక్కో రైతు క్వింటాల్‌కు ఏకంగా రూ.700 నుంచి రూ.900వరకు నష్టపోవాల్సి వస్తోంది. ఇదే పత్తిని కొనుగోలు చేస్తున్న వ్యాపారులు మాత్రం రైతుల పేరిట మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ వ్యాపారం మూడు పువ్వులు..ఆరు కాయలుగా విరజిల్లుతుండటంతో అనేక మంది దుకాణాలు తెరుస్తూ ఈ వ్యాపారంలోకి దిగుతున్నారనే ప్రచారం జరుగుతోంది. గతంలో లైసెన్సు లేని వ్యాపారులకు తాఖీదులు జారీ చేసిన అధికారులు అడపాదడప కొన్నింటిపై చర్యలు తీసుకుంటూ మమ అనిపిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

మార్కెట్ ఆదాయానికి గండి..!

జిల్లాలో పండించిన పత్తి పంట మద్నూర్ మార్కెట్‌కు రాకపోవడంతో మార్కెట్ సెస్ కోల్పోవాల్సి వస్తోంది. ఫలితంగా మార్కెట్ ఆదాయం భారీగా నష్టపోవాల్సి వస్తోంది. ప్రభుత్వం కేవలం మద్నూర్‌లోనే కొనుగోలు కేంద్రం ప్రారంభించిప్పటికీ అనేక మంది రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురావడం లేదు. ప్రస్తుతం పత్తి వ్యాపారం మండల కేంద్రాలతో పాటు మారుమూల పల్లెల్లోనూ విస్తరించడంతో అక్కడే విక్రయిస్తున్నారు. తక్కువ ధరకు విక్రయిస్తూ రైతులు నష్టపోతుంటే.. అదే పత్తిని మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్న దళారులు ప్రయోజనం పొందుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మరోపక్క పల్లెల నుంచి పత్తి తమ దుకాణాలకే తీసుకొచ్చేందుకు ప్రయివేటు వాహనదారులతోనూ ఒప్పందం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలా పత్తిని తీసుకొచ్చిన వాహనదారులకు ఎంతో కొంత కమీషన్ సైతం ఇస్తున్నట్లు ఆరోపణలున్నాయి. మరికొన్ని చోట్ల తూకాల్లోనూ మోసాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అనుమతిలేని దుకాణాలతో పాటు కొనుగోళ్లను అడ్డుకోవాల్సిన అధికారులు అంతగా దృష్టిసారించకపో వడంతో ఈ దందా మరింత విస్తరించేందుకు కారణమవుతోందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

గాంధారిలో సీసీఐ సెంటర్ ఏర్పాటు చేయాలి



కామారెడ్డి జిల్లాలో కేవలం మద్నూర్‌లోనే సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రం ఉండటంతో అక్కడికి పత్తి తరలించేందుకు రైతులు అనేక వ్యయప్రయాసాలు పడాల్సి వస్తుంది. పత్తిని లోడ్ చేసి తీరా అక్కడికి వెళ్లాక తేమ శాతం లేక.. ఇతరాత్ర కారణాలతో రైతులు పడిగాపులు కాయాల్సి వస్తుంది. కావున జిల్లాకు నడిబొడ్డున ఉన్న గాంధారిలో సైతం సీసీఐ సబ్‌సెంటర్ ఏర్పాటు చేస్తే రైతులకు ఇక్కట్లు తొలిగే అవకాశం ఉంటుంది. పత్తి కొనుగోళ్లలో దోపిడీకి పాల్పడుతున్న ప్రయివేటు వ్యాపారులపైన చర్యలు తీసుకోవాలి.

– సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మోతీరాం నాయక్



రామారెడ్డి: వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



నాగిరెడ్డిపేట్: చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మాజీ ప్రధాని వాజ్ పేయ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలో బుధవారం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మర్రి రాంరెడ్డి,రవీందర్ రావు,విఠల్,ఈశ్వర్,గడ్డం ప్రసాద్,పూర్ణచందర్,తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని బుధవారం మండలంలోని వాడి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బాపురెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తురాం, మాజీ బీజేపీ అధ్యక్షులు మేకల హనుమాన్లు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, గోపాల్, విష్ణు, వెంకటరమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : సదాశివనగర్ మండలంలో వాజపేయికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి, మండల ఉపాధ్యక్షులు చక్రధర్ గౌడ్, ప్రవీణ్, మోర్చా అధ్యక్షులు కటికే రమేష్,వ ంండల శక్తి కేంద్రం ఇంచార్జి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : దేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పాయీ శతజయంతి సందర్భంగా గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో బీజేపీ నాయకులు మాజీ మంత్రి నేరళ్ళ ఆంజనేయులు పండ్లు పంపిణీ చేశారు అనంతరం వాజ్ పాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు నేరళ్ల ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రావు , ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకులు మోజీరం నాయక్, నాయకులు చిమల్వర్ సాయిబాబా , శ్రీకాంత్ గౌడ్, మచ్చర్ల శ్రీకాంత్ సంజీవులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : భారతదేశ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఏబి వాజపేయ్ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మండల కేంద్రంలో రథం గల్లిలోని శ్రీ లక్ష్మి నారాయణ టెంపుల్ ఆవరణంలో ఆలయాన్ని శుభ్రం చేశారు. ఆలయ ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంచిన్ వార్ యాదవ్, మండల బీజేపీ అధ్యక్షులు తెప్పవార్ తుకరం, బీజేవైఎం రాష్ట్ర నాయకులు కృష్ణ పటేల్ రౌతు వార్, 29 బూత్ అధ్యక్షులు ఆర్ శ్రీపాద్‌పటేల్ పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల కేంద్రంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నట్లు భాజపా మండల అధ్యక్షుడు వెల్మ సంతోష్‌రెడ్డి తెలిపారు. పార్టీ కార్యాలయంలో ప్రధాని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



సదాశివనగర్‌లో...

కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు హెూటల్ శ్రీను, వెంకట్రావు ప్రధాన కార్యదర్శి నర్సింలు, డాక్టర్ రమేష్, రవికుమార్, మహేష్, సురేష్ ఆయా గ్రామాల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



గాంధారి: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న పలువురు



మద్నూర్: ఆలయాన్ని శుభ్రం చేస్తున్న పలువురు



తాడ్వాయిలో...

ఇటుకబట్టీల్లో సౌకర్యాలు కరువు

- తల్లిదండ్రులతోపాటు చిన్నారులు
- చదువులకు దూరం
- సౌకర్యాలు కల్పించని
- బట్టి యజమానులు



నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

పలక బలపం పట్టాల్సిన వయసులో చిన్నారులు పలుగు పారా పడుతున్నారు. కార్మికుల పిల్లలు కార్మికులుగానే మిగిలిపోతున్నారు. వారి పిల్లలు కూడా పాఠశాలకు సెలవులు ఉన్నప్పుడు వచ్చి ఇక్కడ పని చేస్తున్నట్టు చెబుతున్నారు. కొందరు పిల్లలు అయితే పాఠశాలలకు వెళ్లడం లేదని సమాచారం. నిజామాబాద్ మల్కాపూర్ వెళ్లే దారిలో ఇటుక బట్టీలో కొందరు వలస కూలీలు జోగులాంబ, గద్వాల్, మహబూబ్ నగర్ నుండి వచ్చి పనిచేస్తున్నారు. కొందరు పిల్లలు వారితోపాటు ఇక్కడికి వచ్చి ఉన్నన్ని రోజులు ఇక్కడ తల్లిదండ్రులతోపాటు పనిచేస్తున్నారు. నిజామాబాద్ చుట్టుపక్కల ఉన్న అనేక ఇటుకబట్టిల్లో ఇదే పరిస్థితి. వలస కార్మికులు పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్నారు. గుక్కెడు తాగడానికి పరిశుభ్రమైన నీరు లేక, మలమూత్రాలకు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వారికి ఏమైనా అనారోగ్యం వస్తే ఈఎస్ఐ లాంటి సౌకర్యం, ప్రావిడెంట్ ఫండ్ అనేవి లేవు. లేబర్ యాక్ట్ ప్రకారం ఎన్ని గంటలు పని చేయాలి వారు ఎన్ని గంటలు పని చేసన్నారు, నెలకు ఎన్ని రోజులు సెలవులు తీసుకోవాలని వారికి వర్తించడంలేదు. ఈ విషయాలపైన ఉన్నతాధికారులు దష్టి పెట్టి ఎమ్మార్వో గాని, ప్రావిడెంట్ ఫండ్ అదికారులు గాని, చైల్డ్ లేబర్ డిపార్ట్మెంట్ గాని సందర్శించి వారికి తగిన న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. పిల్లలను పాఠశాలలో చేర్పించాలని, చదివించాలని తల్లిదండ్రులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అవసరమైతే స్వచ్ఛంద సంస్థల సహాయం కూడా తీసుకోవాలని కోరుతున్నారు.



ముగిసిన దేవునిపల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవాలు



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి లో గత నాలుగు రోజులుగా నిర్వహించిన మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవాలు బుధవారంతో ముగిశాయి.

చివరి రోజు జనాలతో చక్రతీర్థం, జాతర జనాలతో కిక్కిరిసిపోయింది. వీడిసి అధ్యక్షుడు గూడెల్లి గంగారం మాట్లాడుతూ దేవునిపల్లి మల్లన్న కళ్యాణోత్సవాల్లో భాగంగా ఐదు రోజులపాటు నిర్వహించిన జాతర ఆదాయం లెక్కింపు బుధవారం రోజు చేపట్టినట్టు తెలిపారు. అగ్నిగుండాలు, ఓడిబియ్యం, కళ్యాణ కట్నాలు, హుండీ, వేలంపాట ద్వారా వచ్చిన ఆదాయం రూ.80,682/- సమకూరిందన్నారు. అనంతరం మధ్యాహ్నం 3,000 మందికి విడిసి ఆధ్వర్యంలో భక్తులకు, చుట్టుపక్కల గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు డా.పైడి ఎల్లారెడ్డి, కుంటా లక్ష్మారెడ్డి, బండారి నరేందర్ రెడ్డి, విపుల్ జైన్, మనోహర్ రెడ్డి,రాజు పాటిల్,నంది వేణు,కాసర్ల రవీందర్, దోమకొండ ఎస్సై ఆంజనేయులు, కౌన్సిలర్ పోలీసు కృష్ణాజీ రావులు దర్శించుకున్నారు. కాకతీయుల కాలం నుండి ఆలయంలో నిరంతరాయంగా మల్లికార్జున స్వామి పూజలందుకోవడం గొప్ప విషయమని వారు కొనియాడారు. చివరగా మల్లికార్జున స్వామి మేడాలమ్మగొల్ల కేతమ్మల నాగవెల్లి కార్యక్రమాన్ని ఒగ్గు కళాకారులు పట్నాలు వేసి మల్లన్న కళ్యాణోత్సవాలను ముగింపు చేశారు. ఈ కార్యక్రమంలో వీడిసి ఉపాధ్యక్షులు వంగ రాహుల్ ,నిట్టు లింగారావు ,ప్రధాన కార్యదర్శి ద్యావరి నవీన్,కోశాధికారి నాగల్ల స్వామిదోని, విడిసి కార్యవర్గం మీసాల నవీన్, చాకలి రమేష్, బోడోల్ల రాజేందర్, పెద్దోళ్ల శిధర్ రావు,మీసాల శ్రీను, మోత్కూరు నరేష్,గొల్ల సాయిరాం యాదవ్, అవుసుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

75వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు బుధవారం ప్రభుత్వ సాధారణ వైద్యశాల కామారెడ్డిలో వారి మాతృమూర్తి క్రీ.శే నీల విమల 12వ వర్థంతి సందర్భంగా 75వ సారి రక్తదానం చేసి ఎమరాల్డ్ రక్తదాతల క్లబ్ లో నమోదు అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్త దానం చేయడం వలన గుండె సంబంధిత, క్యాన్సర్ లు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువ అని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం 15 రోజులకు ఒకసారి ప్లేట్ లెట్స్ ను అందజేసే అవకాశం ఉంటుందని తెలిపారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలన్నారు. ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని, 2025 వ సంవత్సరంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నంబర్ కి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ నూర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.